స్వచ్ఛ పార్వతీపురం ప్రతి ఒక్కరి బాధ్యత: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: స్వచ్ఛ సుందర పార్వతీపురంను ఆవిష్కరించుటకు ప్రతిఒక్కరూ తమ బాధ్యతలను అలవాటుగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కళ్యాణ మండపంలో సర్పం చ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డీలకు శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రీన్ అంబాసిడర్‌ల వ్యవస్థ ఉందని, తడి చెత్త, పొడి చెత్త, గాజు, బ్లేడ్, అపాయకర వస్తువులు వేరు చేసే విధానం పట్ల ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇళ్ల నుంచి సేకరిస్తున్న పదార్థాలతో పాటు జిల్లాలో మంజూరు చేసిన గోకులాలు ఉన్నాయని తద్వారా లభించే పేడ వంటి పదార్థాలను వినియోగించుకొని సేంద్రియ పదార్థాలను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయవచ్చని ఆయన అన్నారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా

ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండల రావు, స్వచ్ఛ సుందర పార్వతీపురం ప్రతినిధి పద్మజ, ఘన, ద్రవ వనరుల నిర్వహణ కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

విశాలాంధ్ర - బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లాలో వున్న ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. శ్యామలకు ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఏఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ టివిటి గ్రూపు, స్కాట్లాండ్ వారు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లించలేదని, జీవోల ప్రకారం శానిటేషన్ వర్కర్లకి, సూపర్వైజర్లకి 16,000/-, సెక్యూరిటీకి 12,600/- చెల్లించడం లేదని, వేతనానికి తగిన పిఎఫ్ జమ చేయకుండా రూ.500 లోపు మాత్రమే జమ చేస్తున్నారని, ఈఎస్ఐ కార్డులు నేటి వరకు ఇవ్వలేదని అన్నారు. తక్షణమే కలుగజేసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరామని లేనియెడల ప్రత్యక్ష ఆందోళనా కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అలజంగి కుమారమ్మ, రవి, కమల, ఎస్.శంకర్రావు, సుధీర్, రామారావు, త్రినాధ, అనూరాధ, వెంకటరమణ, రాజు, పార్వతీపురం జిల్లా ఆసుపత్రి, పాలకొండ, సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపర్ వైజర్లు, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి పెద్దపీట

విశాలాంధ్ర - సీతంపేట: మండలంలో ఆర్ట్స్ సంస్థ నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా మన్యం సహజ ఎఫ్‌పీఓ సీతంపేట మండలంలోని నౌగుడా గ్రామంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ సంస్థ, నాబార్డ్ సహకారంతో ఏర్పాడిన మన్యం సహజ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా ఆదివాసీ ప్రాంతాలలో ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకం, విలువ ఆధార శిక్షణ ఇచ్చి ఉత్పత్తులకు ఎక్కువ ధర వచ్చేలా కృషి చేస్తున్నట్టు నాబార్డు డీడీఎం దినేష్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ గీతాంజలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ఏఆర్ఎస్ ఎస్.లక్ష్మీనారాయణ, సీనియర్ సైంటిస్ట్, డా. టి.రాజశేఖర్, సీనియర్ సైంటిస్ట్ డా.అనూష, వెలుగు ఏపీఎం పార్వతి, వాసాన్ పాత్రో, ఎఫ్‌పీఓ సమన్వయకర్త ఎన్.అనూప్, సీఈఓ బి.శంకరరావు, వరహాలమ్మ పాల్గొన్నారు.

శంబర హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - మక్కువ: శంబర పోలమాంబ అమ్మవారి దేవస్థానం జాతర ఉత్సవంలో భాగంగా మూడవ మంగళవారం నుండి ఏడవ మంగళవారం వరకు ఆలయ హుండీలను దేవాదాయ శాఖ జిల్లా ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి, గ్రామ పెద్దలు సేవకులు సమక్షంలో లెక్కించారు. చదురుగుడి హుండీలు ద్వారా రూ 16, లక్షల 9 వేల 502 రూపాయలు ఆదాయం వచ్చింది. వనం గుడి హుండీల ద్వారా రూ 5 లక్షల 74 వేల 411 రూపాయలు ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్.రాజారావు, ఆలయ కార్య నిర్వహణాధికారి వివి.సూర్యనారాయణ, సాలూరు గ్రూప్ దేవాలయాల ఈఓ టి.రమేష్, గ్రామ ఉపసర్పంచ్ అల్లు వెంకటరమణ, మాజీ చైర్మన్ పూడి దాలి నాయుడు, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ నైదాన సూర్యనారాయణ, అఖ్యాన నరసింగరావు, పంచాయతీ మెంబరు వెదుళ్ల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

సహకార బ్యాంకులో చోరీకి యత్నం

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలోని మార్కెట్లో ప్రధానకూడలిలో ఉన్న సహకార బ్యాంకుకు సంబంధించి గేట్లుతాళాలు విరగగొట్టడంతో పాటు లోపల లాకర్ గేట్లు తెరిచేందుకు ప్రయత్నం చేసి విఫలమయ్యారు. మంగళవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి బ్యాంకు బయట తలుపులను విరగగొట్టారని, లోపల సేప్ లాకర్ గేట్లు కూడా తెరిచేందుకు ప్రయత్నించి విఫలమయ్యారని పోలీసులకు బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ గోవిందరావు, ఇన్చార్జి ఎస్ఐ సింహాచలం, క్లూస్ టీమ్, పోలీస్ సిబ్బంది విచ్చేసి అన్ని కోణాల్లో పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారి తెలిపారు. ఇదిలా ఉండగా బ్యాంకులో చుట్టుప్రక్కల ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించామని ఇద్దరు మాస్క్ వేసుకొని లోపలకు ప్రవేశించే ప్రయత్నాలు చేసినట్లు కనిపిస్తుందన్నారు. దీనిపై పూర్తిగా దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. సీతానగరం ప్రధాన బజార్లోని ప్రధాన కూడలి వద్ద ఉన్న బ్యాంక్ తాళాలు పగలగొట్టడంపై ఒకసారి ప్రజలు ఉలిక్కిపడ్డారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు



విశాలాంధ్ర - కురుపాం: ఏపీ మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరంనకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి ప్రకటనలో కోరారు. ఎంపీసీ/బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు ఈనెల 17 నుండి మే 22వ తేదీ వరకు స్వీకరించబడతాయన్నారు. వెబ్సైట్ http://cse.ap.gov.in, http://apms.apcfss.inను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 150 రూపాయలు, ఇతరులకు 250 రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రవేశం 10వ తరగతి మార్కుల, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఇవ్వబడుతుందన్నారు.

వ్యాధినిరోధక టీకాలతో ప్రాణాంతక వ్యాధులు దూరం

విశాలాంధ్ర - కొమరాడ: నిర్ధీత గడువులోగా పిల్లలకు టీకాలు వేయాలని వైద్యారోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. బుధవారం చంద్రంపేట గ్రామంలో టీకా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకా కార్డులు, ఆర్సిహెచ్ రికార్డులు పరిశీలించి ఎంతమంది పిల్లలు, గర్భిణీలకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు, షెడ్యూల్ ప్రకారం వారి గడువు తేదీలు, ఏ ఏ వ్యాక్సిన్ వేయడం జరిగింది క్షుణ్ణంగా పరిశీలించారు. పూర్తి చేసిన ప్రతీ టీకా వివరాలు అదే రోజు ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. గర్భిణిలతో మాట్లాడి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. పిల్లల ఎదుగుదల క్రమంలో చాలా వ్యాధుల నుండి రక్షణ పొందడానికి

టీకాలు సకాలంలో వేయడం, క్షయ, హెపటైటిస్, న్యుమోనియా, కోరింతదగ్గు, కంఠసర్పి, దనుర్వాతం, తట్టు, రుబెల్లా, అతిసారం, ఒదృష్టి సమస్యలు మొదలగు ప్రాణాంతక వ్యాధులకు గురికాకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యాలయ డెమో వై.యోగీశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది ప్రమీల, అనూష, అంగన్వాడీ సిబ్బంది అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవి మంచి ఫలితాలు సాధించాలి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర - కురుపాం: గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, మంచి భవిష్యత్తు కలిగి ఉండాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు సూచించారు. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. పరీక్షలకు ప్రణాళికను రూపొందించుకోవాలని, సులభంగా అధిక మార్కులు ఏవిధంగా సాధించాలో సూచనలు చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు చదువును భారంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన స్టీల్ ప్లేటులు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ గోవింద, హెచ్‌డబ్ల్యూఓ కె.సూర్య నారాయణ, ఉపాధ్యాయులు ఎం.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

విశాలాంధ్ర - సీతంపేట: గిరిజన స్వాభిమాన వేడుకలు 2025లో భాగంగా టీసీర్ టి ఎం విశాఖపట్నంలో నిర్వహించిన పెయింటింగ్ ఆర్ట్ కాంపిటేషన్‌లో సీతంపేట ఐడీడీఏ నుండి పాల్గొన్న వారు ప్రధమ, తృతీయ బహుమతులు సాధించారు. 6, 7 తరగతుల విభాగంలో నిర్వహించిన పోటీలలో ప్రధమ బహుమతి ఎస్.లావణ్య 6వ తరగతి ఆశ్రమ పాఠశాల ముత్యాలు విద్యార్థికి రూ.10,000/-లు, తృతీయ బహుమతి ఎస్.నిర్మల 7వ తరగతి, ఏపిటిడబ్ల్యూఎస్,

సీతంపేట విద్యార్థికి 5000/-లు నగదు బహుమతి దక్కించుకోవడం జరిగింది. వీరిని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సీఎంవో చల్ల చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

విశాలాంధ్ర - బలిజిపేట: త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురవ్వకుండా పరీక్షలు రాయాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి-1 సామల సింహాచలం అన్నారు. బుధవారం ఆయన అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రీ ఫైనల్, గ్రాండ్ టెస్ట్ పరీక్షలను ఏ విధంగా రాశారు, వాటిలో వచ్చిన మార్కులు తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 17వ తేదీ నుండి జరిగే పబ్లిక్ పరీక్షలను చక్కగా రాసి విజయం సాధించాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సమకూర్చిన అట్టలు, పెన్నులు తదితర పరీక్షా సామగ్రిని హెచ్ఎం చప్ప రమణతో కలిసి పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్ రమణ, గణేష్, సత్యనారాయణ, గణపతి, శ్యామ్, బి సింహాచలం సుగుణాకర్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

టీబీపై అవగాహన

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో బొద్దు సామంతవలసలో, ఈనెల 24వ తేదీన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా బుధవారం టిబిపై అవగాహన, టిబి స్క్రీనింగ్ చేయడం జరిగిందని టిబి సూపర్వైజర్ నరేష్ చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు, రెండువారలకు మించి జ్వరం, దగ్గుతున్నప్పుడు కఫము ద్వారా

రక్తపు జీరలు పడటం, బరువు తగ్గుట, ఇలాంటి లక్షణాలు వుంటే వెంటనే దగ్గర్లో వున్న వైద్య సిబ్బందికి లేదా హాస్పటిల్‌కి వెళ్లి డాక్టర్‌ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పెరిగిన గృహ నిర్మాణ వ్యయాన్ని సద్వినియోగం చేసుకోండి

కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: ఇటీవల గృహ నిర్మాణ వ్యయాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం గృహ నిర్మాణ లబ్దిదారులు గృహాలను నిర్మించుకొని లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం పాడేరు మండలం సలుగు పంచాయతీ కప్పర మజ్జి గ్రామంలో పిఎం జన్ మన్ కింద మంజూరైన 28 గృహ నిర్మాణాలకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గృహ నిర్మాణ రంగంలో పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదనపు వ్యయాన్ని మంజూరు చేసిందని, దీనిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పిఎంఎవై, పిఎం జన్‌మన్ పథకాల కింద చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలకు అయ్యే ఖర్చును పెంపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తద్వారా ఎస్‌సి, బిసిలకు అదనంగా రూ.50 వేలు, ఎస్‌టిలకు రూ.75 వేలు, పివిటిజిలకు లక్ష రూపాయలు చొప్పున అదనంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ వారికి అవగాహన కల్పించారు.

గంజాయి సాగుతో అనర్థాలు

విశాలాంధ్ర - ముంచింగిపుట్: మండల పరిధిలో గల బరడ పంచాయతీ బిమిడి గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎం.శ్రీనివాసబాబు పరివర్తన గంజాయి సాగు వద్దు - సంప్రదాయ పంటలు ముద్దు అనే కార్యక్రమం నిర్వహించామని తెలిపారు గంజాయి సాగు వద్దు అని, సాగుచేయడం చట్ట రీత్యా నేరం అని వివరించారు. ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే సాంప్రదాయ మేలైన పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు సాగు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ ఐసీఆర్పీ వెంకటరావు, అద్దు బిస్నాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

15న పాడేరులో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: ఈ నెల 15వ తేదీన పాడేరు వరభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ తెలిపారు. బుధవారం జేసీ చాంబర్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మెగా జాబ్ మేళా పోస్టర్‌ను జేసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్ట గల సుమారు 28 సంస్థలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని వారికి అవసరమైన నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసి వెంటనే వారికి నియామక ఉత్తర్వులు అందజేస్తారని ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 ఏళ్ళు నిండిన పదవ తరగతి ఆ పైన ఉన్నత చదువులు, డిగ్రీ పూర్తీ చేసిన వారు, ఫార్మసీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉపాధి పొందాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు వారి విద్య, నైపుణ్యాల ఆధారంగా రూ.12 వేలు నుండి రూ.35 వేలు వరకు వేతనం లభిస్తుందని జెసి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అదికారి డా. పి.రోహిణి, సహాయకులు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మిరియాల పంటకు రూ.1000 ప్రకటించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: ఏజెన్సీలో గిరిజనులు సాగు చేస్తున్న మిర్యాల పంటకు కిలో రూ.1000లు మద్దతు ధర ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సురేంద్ర డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సాగర పంచాయతీ టిక్కిలిబెడ్డలో బుధవారం సందర్శించి పీవీటీజీ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎం జన్మన్ పథకం ద్వారా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు రూ.10 లక్షలు చెల్లించాలని

డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవతోపాటు 18 ఏళ్లు దాటిన మహిళలకు రూ.1500 చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అపార్టీ నాయకుడు లింగన్న, కె.నర్సింగ్ చిన్నయ్య, శ్రీను, చిన్నయ్య, లింగన్న, అన్ను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక శాఖ ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయ మండలం మాడగడ పంచాయతీ పకనకూడా గ్రామానికి చెందిన పూజారి లోలిత్ కుటుంబానికి పర్యాటక శాఖ రెండు లక్షల 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసింది. అరకులోయ పర్యాటక శాఖకు చెందిన మయూరి అతిథి గృహంలో పని చేస్తున్న పూజారి లొలిత్ గత ఫిబ్రవరి 17వ తేదీన విధి నిర్వహణలో ఉండగానే హఠాత్తుగా మృతి చెందారు. లోలిత్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిఐటియు, పర్యాటక శాఖ కార్మికుల యూనియన్, గిరిజన సంఘం ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. దీంతో స్పందించిన పర్యాటకశాఖ లొలిత్ కుటుంబానికి 5 లక్షల 25 వేల రూపాయలు పరిహారం ఇవ్వడానికి ఒప్పందం చేసుకుంది. దీనిలో భాగంగానే మొదట విడతగా బుధవారం గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి పొద్దుబాలదేవ్, పర్యాటశాఖ యూనియన్ నాయకుడు బి.గంగరాజు, వంతాల బాబూరావు, మాజీ సర్పంచ్ పి.అర్జున్ సమక్షంలో బాధిత కుటుంబానికి టూరిజం శాఖ అధికారులు రెండు లక్షల 12 వేల రూపాయలు పరిహారం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయండి

జెడ్పీ సీఈవో నారాయణమూర్తి



విశాలాంధ్ర - చింతపల్లి: మండల స్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి పి.నారాయణ మూర్తి అన్నారు. బుధవారం చింతపల్లి వచ్చిన ఆయన వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో యూఎస్‌వి శ్రీనివాసరావుతో కలిసి చింతపల్లి -1 గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. గ్రామంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను సందర్శించి ఇంటింటి నుండి చెత్త సేకరణ జరిపి పంచాయతీకి ఆదాయం సమకూరేలా తగు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌ను ఆదేశించారు. అలాగే మండలంలో పలు కార్యాలయాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బాలకిషోర్, గ్రామీణ నీటిపారుదల శాఖ డీఈ కరుణ, ఏఈ స్వర్ణలత, తహసీల్దారు రవికుమార్, జడ్పీటీసి సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పాడేరు: రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. వైసీపీ అంటేనే ప్రజా సంక్షేమం అని, పార్టీ కులాలకు మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమమే ధ్యేయంగా నడుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జల్లిపల్లి సుభద్ర, మాజీ శాసన సభ్యులు,చెట్టి పాల్గుణ, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర - హుకుంపేట: డాక్టర్ వైఎస్సార్-టీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో హుకుంపేట మండలం పెదగరువు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్లాంక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ పది విద్యార్థులు ప్రశాంతంగా చదువుతూ మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల కొండమ్మ, ఉపాధ్యాయులు జి.జీవన జ్యోతి, మంజుల, మోద సునీత, పలువురు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తారురోడ్డు మంజూరు చేయరూ...

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని గన్నేరుపుట్టు పంచాయతీ గవ్వలమామి, డి-సంపంగి పుట్టు పీవీటీజీ గ్రామానికి తారు రోడ్డు గ్రాంట్ చేయాలని హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ప్రజాచైతన్య యాత్రల్లో భాగంగా వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు ఆ

గ్రామానికి చేరుకొని అక్కడి ప్రజల కష్ట సుఖాలు అడుగి తెలుసు కున్నారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామానికి తారు రోడ్డు, పీవీటీజీలకు 35 కేజీల బియ్యం, అంత్యోదయ కార్డులు, గ్రావిటీ స్కీమ్, తాగునీటి పైప్ లైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, రామన్న, రవి, గణేశ్, బాలన్న, కొండమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్

విశాలాంధ్ర - అనంతగిరి: మండల కేంద్రంలో ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని అనంతగిరి ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. మీకోసం అనే కార్యక్రమం ద్వారా పిజిఆర్ఎస్ అనే కార్యక్రమం ప్రతి సోమవారం మండల కేంద్రంలో అధికారులతో జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మండల స్థాయి అధికారులు అందరూ హాజరై ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో సమస్యలు ఉన్నా అర్జీలను పెట్టుకోవచ్చన్నారు.

ఎమ్మెల్యే శిరీషా దేవి తక్షణమే రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల. 5వ షెడ్యూల్ భూభాగంలో భూ హక్కు చట్టమైన 1/70ని దిక్కరిస్తూ గిరిజనేతరులకు పక్కాగృహల ఏర్పాటుకు వెసులుబాటు కల్పించాలని శాసన సభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే శిరీషాదేవి తక్షణమే రాజీనామా చేయాలని డీఎల్ఓ నాయకులు కొండపల్లి కాంతారావు, కొర్ర మార్క్ రాజ్ డిమాండ్ చేశారు. ఆదివాసీ చట్టలపై అవగాహన లేకుండా గిరిజనేతరులకు వెసులుబాటు కల్పించాలని ప్రస్తావించడాన్ని వారు తప్పుబట్టారు. ఇటీవల శాసనసభాపతి అయ్యన్న పాత్రుడు ఆదివాసీ చట్టాన్ని గౌరవించకుండా, అవగాహనరహితంగా వ్యాఖ్యానించిన వాఖ్యలకు ఫలితంగా మన్యం ప్రజల ఆగ్రహానికి గురయ్యారన్నారు. చివరికి అయ్యన్న వ్యాఖ్యలకు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందన్నారు. ఆదివాసీ చట్టాలను గౌరవించకుండా, అవహేళన చేస్తే సహించేది లేదని, అలాంటి వారు రాజ్యాంగ వ్యతిరేక శక్తులేనని అన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు వితరణ

విశాలాంధ్ర - వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా. మండలంలోని రామవరం పాడు గ్రామంలో ఇటీవల"సోలం నరసింహారావు ఇల్లు విద్యుత్ ఘాతానికి పూర్తిగా దగ్ధం కావడంతో వారి కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు "కాకునూరు కృష్ణార్జున రావు బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాకునూరు కృష్ణార్జునరావు మాట్లాడుతూ ఎవరికి ఎప్పుడు ఏ ఆపద కలిగిన మా సంస్థ సాయం చేయడానికి

ముందుంటుందని, మానవతా దృక్పథంతో దాతలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల రామారావు, నోముల శ్రీనివాసరావు, బాగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాతకోటలో మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ

విశాలాంధ్ర - మారేడుమిల్లి: వై.రామవరం మండలం పాతకోట గ్రామంలో గ్రామీణులు, విద్యార్థులు, ఇతరులు స్వతఃసిద్ధంగా బయటికి వచ్చి మావోయిస్టులకు వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో ర్యాలీ

నిర్వహించారు. ఈ ర్యాలిలో మావోయిస్టుల అరాచకాలను ఎండకడుతూ మావోయిస్టులు ఇంతకుముందు వాళ్ళు చేసే అరాచకాల వల్ల అభివృద్ధి కుంటుపడగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం చొరవతో అభివృద్ధి ముందుకు వెళుతుందని గ్రహించిన ప్రజలు మావోయిస్టులు మాకు వద్దు అభివృద్ధి మాకు ముద్దు అని నినాదాలు చేశారు.

ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజన్సీలో మంజూరైన పేద గిరిజనుల గృహాలు త్వరితగతిన పూర్తిచేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం రాత్రి స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ప్రభుత్వం ఎస్టీ లబ్దిదారులందరికీ పక్కా ఇళ్ళు నిర్మించాలని నిర్ణయం తీసుకుందని, ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 2029 నాటికి "అందరికీ ఇళ్ళు" లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందన్నారు. పి ఎం ఏ వై (గ్రామీణ) పీఎం జన్మన్ పథకం గిరిజనులకు రూ.75,000/-, పీవీపీజీలకు 1,00,000/- నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి అనుమతినిచ్చిందన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు ఐటీడీఏ ఆవరణలో పీఓ అపూర్వ భరత్ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. మన్యం కవి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, వరదసహాయక కార్యక్రమాలు, మొక్కలు నాటడం వంటి అనేక సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న యువ కవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ అధ్యాపకునిగా పనిచేస్తున్న నూనె రమేష్ స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలో

చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకు నూనె రమేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సిబ్బంది, స్థానిక మీడియా మిత్రులు, విద్యార్థులు వేముల చిరంజీవి, ముర్రం సురేష్, బంధం ప్రశాంత్, రవ్వ లక్ష్మణ్, మడకం మానస, సున్నం మత్తేశ్వరి, తుష్టి రాధ, ముర్రం సుబ్బలక్ష్మి, కిలో సాయి దుర్గ, కొవ్వాసి రజిత తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికను మోసగించిన వ్యక్తిపై పాక్సో కేసు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి గ్రామానికి చెందిన చిత్తారపు రాంబాబు అనే వ్యక్తి ఇంటర్మీడియట్ చదువుతున్న మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించినందుకు బిఎన్ఎస్, పొక్సో కేసు నమోదు చేసినట్లు రాజవొమ్మంగి సిఐ ఎన్.సన్యాసి నాయుడు తెలిపారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో రాజవొమ్మంగి ఎస్సై నరసింహ మూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియా కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలి

విశాలాంధ్ర - బెలగాం: సికిల్ సెల్ ఎనీమియా కేసులపై వైద్యాధికారులు స్వయంగా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా కేసులు వివిధ కారణాలతో భవిష్యత్తులో ముందడుగు వేయుటకు వెనుకంజ వేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వపరంగా వారికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని వారు పొంది మంచి ఆరోగ్యం, భవిష్యత్తు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదులో జాప్యం జరగరాదని ఆయన అన్నారు. అభా ఐడి వెంటనే వచ్చే విధంగా చేయాలని ఆయన పేర్కొన్నారు. మొండెంఖల్లు తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శత శాతం ప్రసవాలు ఆసుపత్రిలో చేయడం పట్ల వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అసంక్రమిత వ్యాధుల సర్వే బాగా చేపట్టాలని అన్నారు. అందులో ఆర్.ఆర్.బి పురం వైద్య అధికారి బాగా చేయడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. భద్రగిరి, సాలూరు, కురుపాం ఆసుపత్రుల అదనపు

భవనాల పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాకు ఐదు అంబులెన్స్ లు, ఒక సంచార ఎక్స్ రే యూనిట్ వచ్చాయని వాటిని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న వైద్య ఆరోగ్య సేవలను వివరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి ఎం. వినోద్ కుమార్, డిప్యూటీ డిఎం హెచ్ఓలు డా. టి. జగన్మోహనరావు, పద్మజ, ఆర్.బి.ఎస్.కె జిల్లా సమన్వయ అధికారి పి.ఎల్ రఘు కుమార్, సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, మలేరియా కన్సల్టెంట్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వైసీపీ ఆధ్వర్యంలో విజయవంతమైన యువత పోరు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: విద్యార్థిని విద్యార్థులకు బకాయపడ్డ ఫీజు రియంబర్స్‌మెంట్ నగదు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో వైసిపి ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్నదొర, పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, జిల్లా ప్రజా ప్రతినిదులు ర్యాలీగా పాల్గొని ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ హేమలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తక్షణమే విద్యార్థిని విద్యార్థులకు ఫీజులు విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించాలని, లేనియెడల 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగ యువతను మోసం చేయకుండా వారిని ఆదుకోవాలని లేనియెడల ఈ పోరాటం మరింత ఉధృతం చేసి ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు వారి తరుపున పోరాటం చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత, వైసీపీ ప్రజా ప్రతినిధులు జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, జిల్లా పార్టీ కార్యవర్గం సభ్యులు, నియోజకవర్గాల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 426 మంది గైర్హాజరు

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి మంజులవీణ

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి.మంజులవీణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి జిల్లాలో సాధారణ కోర్సుల విద్యార్థులు 195 మంది, ఒకేషనల్ విద్యార్థులు 231 మంది గైర్హాజరయినట్లు తెలిపారు. జిల్లా ఎగ్జామినేషన్ కమిటీతోపాటు రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ చేసాయన్నారు. 461 సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఈ పరీక్షలను జిల్లా ఎగ్జామినేషన్ కంట్రోల్ రూమ్, రాష్ట్ర ఎగ్జామినేషన్ కంట్రోల్ రూములు పర్యవేక్షణ చేశాయన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగలేదని తెలిపారు. ఇంటర్మీడియట్ జనరల్ పరీక్షలు ఈనెల 15తో ముగుస్తాయని, ఒకేషనల్ పరీక్షలు ఈనెల20తో ముగుస్తాయన్నారు. ఈనెల 17నుండి ఇంటర్మీడియట్ పరీక్ష జవాబుపత్రాల మూల్యాంకనం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ

జూనియర్ కళాశాలలో ప్రారంభం కానుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మంజులవీణ తెలిపారు. ఈ మూల్యాంకణానికి క్యాంప్ ఆఫీసరుగా తననే ఇంటర్మీడియట్ బోర్డు నియమించడం జరిగిందన్నారు. మొదట విడతగా ఈనెల 17 నుండి సంస్కృతం జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతుందని తెలిపారు. మూల్యాంకనం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి సిబ్బంది నియామకాన్ని కూడా ఇంటర్మీడియట్ బోర్డ్

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండల కేంద్రంలో వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పి.పరశురాం ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్

కట్ చేసి కార్యకర్తలకు అధ్యక్షుడు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వి.వెంకటరావు, ఎంపీపీ బి.ఈశ్వరి, జెడ్పీటీసీ సిహెచ్ జానికమ్మ, వైస్ ఎంపీపీ ఆనందరావు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు హరి, అరకు సర్పంచ్ శారద, వైస్ ఎంపీపీ లలిత, మండల సీనియర్ నాయకులు సింహాచలం, కృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్

విశాలాంధ్ర - చింతూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం ఆధ్వర్యంలో బుధవారం అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యాశాఖ నియమించిన సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు వి.వి.సుబ్బారావు, రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ఎస్.ఆర్.బి.చక్రవర్తి అకడమిక్ అడ్వైజర్స్‌గా హాజరై అధ్యాపకులందరికీ మార్గనిర్దేశకత్వం చేశారు. అలాగే వి.వి సుబ్బారావు, కళాశాల అభివృద్ధికి నాక్ ఎక్రిడిటేషన్ సంసిద్ధం కావడానికి సలహాలను అందించగా, ఎస్.ఆర్.బి చక్రవర్తి నాక్ అక్రిడేషన్‌లో పాటించవలసిన మెలకువల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం కళాశాల ప్రత్యేకతలు, బోధనకు సంబంధించిన వివరాలను అకాడమిక్ అడ్వైజర్స్‌కి తెలియజేశారు.

ఆదివాసీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - పాడేరు: ఆదివాసీ హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఆయన అధ్యర్యంలో అల్లూరి జిల్లా పాడేరు సిల్వర్

నగర్‌లోగల సంఘం కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అల్లూరి జిల్లాలో 5వ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 పీసా చట్టాలు అమలులో ఉన్న స్వతంత్రము వచ్చి రాజ్యాంగం అమలులో ఉన్న ఇప్పటికి ఆదివాసీ చట్టాలు అల్లూరి జిల్లా వ్యాప్తంగా అమలుకు నోచుకోకపోవడం విచారకరం అన్నారు. అదేవిదంగా ప్రభుత్వ ఆస్తులు కాలువలు కుంటలు పోరంబోకు భూములు సంరక్షించడంలో రెవిన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి షెడ్యూల్ ఏరియాలో భూమి కబ్జాల నివారణకు 1/70 చట్టం సంరక్షణపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గెమ్మెల బొంజుబాబు, కిల్లో రాజారావు, సోమేల బాలరాజు, ఆదివాసీ మహిళ నాయకురాలు కొర్ర చిన్నారి, జర్ర రాణి, జి.రమాదేవి, మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిరీష దేవి ఆదివాసులకు క్షమాపణ చెప్పాలి

ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర - పాడేరు: రాష్ట్ర శాసనసభలో రంపచోడవరం ఎమెల్యే మిరియాల శిరీషాదేవి గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని చట్టసభలో మాట్లాడడం ఆదివాసులకు ఆదివాసీ హక్కులు, చట్టాలకు ద్రోహం

చేయడమేనని, ఆదివాసుల హక్కులు, చట్టాలు జోలికోస్తే సహించేది లేదని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 1952 ముందు నుండి రంపచోడవరం ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా గృహాలు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని రంపచోడవరం ఎమెల్యే అడగడం 1/70 చట్టం ఉల్లంఘించడమేన్నారు. ఆదివాసీ ప్రజాప్రతినిధి అయివుండి ఆదివాసీ హక్కులు, చట్టాలు నిర్వీర్యం చేసేవిధంగా మాట్లాడడం తగదన్నారు. తక్షణమే రంప చోడవరం ఎమెల్యే మిరియాల శిరీషాదేవి ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, రాజు, చంటి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి ఆర్థికసాయంపై హర్షం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: కూటమి ప్రభుత్వం మన్యంలో ఇల్లు కట్టుకునే గిరిజనులకు అదనంగా ఇచ్చే ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తుందని మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. చాలామంది గత ప్రభుత్వం అందించిన సొమ్ము సరిపోక ఇళ్ల నిర్మాణాలు మధ్యలో ఆపేసి దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని, వారందరికి ప్రభుత్వం అండగా నిలబడిందని తెలిపారు. కాగా కొండరెడ్డి వర్గానికి లక్ష రూపాయలు, ఇతర వర్గాలకు 75000 రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాన్, గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి తప్ప రాజకీయం తగదు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: సామాజికంగా పనికొచ్చే అభివృద్ధి వనులపై ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలే తప్ప రాజకీయం చేయడం సరికాదని టిడిపి మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు చెప్పారు. మండల కేంద్రంలోన కిడారి సామాజిక భవనంలో ఆ పార్టీ శ్రేణులతో

బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీకి వెళ్లకుండా ఎమ్మెల్యేలు రాజకీయం చేయడం సరికాదన్నారు. ప్రజల ఓట్లతో గెలిచి, పన్నులతో జీతాలు తీసుకుంటున్న ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో గిరిజనుల సమస్యలపై గళమెత్తి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలాని ఆయన హిత బోధించారు. కూటమి ప్రభుత్వం రాకతో గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని చెప్పారు. దీన్ని చూసి ఓర్వలేక వైకాపా నాయకత్వం రాజకీయం చేస్తోందన్నారు. ఇప్పటికైన గిరిజన ఎమ్మెల్యేలు పత్రికల ప్రకటనలకు పరిమితం కాకుండా గిరి పుత్రుల అభివృద్ధి, గిరిజన సమస్యలపై అసెంబ్లీలో చర్చించి అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఆనంద్, జక్కయ్య, కుమార్, నర్సు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

గుండాలలో అష్టలక్ష్మి యాగం ప్రారంభం

విశాలాంధ్ర - ఎటపాక: గుండాలలో అష్టలక్ష్మి యాగం బుదవారం ప్రారంభం అయ్యింది. ఎటపాక మండలం గుండాల సమీపంలోఅష్టలక్ష్మి ఆశ్రమం వద్ద (గుండాల సమీపంలో ఉన్నటువంటి ఆశ్రమం) వద్ద మీడియా సమావేశం

నిర్వహించారు. బుదవారం నుండి ఈనెల 23వ తేది వరకు అష్ట లక్ష్మి యాగం జరుగుతుందని,సాయంత్రం పూట ప్రవచనాలు కుంకుమ పూజలు జరుగుతాయని యాగానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. యాగానికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం, బోజన వసతి, ఏర్పాటు చేశామన్నారు. యాగశాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా వాలంటీర్లు ఏర్పాటు చేశామని, భక్తులకి సౌకర్యాలు కల్పించే విషయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అష్టలక్ష్మి వైభవ దీపిక అధ్యక్షులు శ్రీ శ్రీ పీతాంబరం రఘునాథచార్య స్వామి వారు కమిటీ సభ్యులు మాధవ రెడ్డి కమిటి సబ్యులు పేర్కొన్నారు.

వైభవంగా అమ్మవారి నిండు జాతర

విశాలాంధ్ర - ఎటపాక: మండల పరిధిలోని పాండు రంగాపురం గ్రామం నందు సమ్మక్క సారక్క దంతేశ్వరమ్మ ఆలయ కమిటీ సభ్యులు పూజారి సీతారామయ్య దేవారి బాల సమ్మక్క సారక్క దంతేశ్వరమ్మ అమ్మ వార్ల జాతర నల్ల వ రోజు నిండు జాతర మనంగా

నిర్వహించారు. ఈ జాతరకు భక్తులు ఆంధ్ర, తెలంగాణ ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల నుండి వస్తున్నారు అని ఎంతోమంది సంతానం కోసం, ఆరోగ్యం సమస్యలు వారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు ఈ దంతేశ్వరమ్మ ఆలయాన్ని సందర్శిస్తున్నారు. అంతేకాదు గ్రామస్తులు వారి యొక్క కులదైవాన్ని ప్రతి సంవత్సరం నాలుగు రోజులు పాటు భక్తి శ్రద్దలతో జాతర జరుపుకుంటున్నారు. ఈ జాతరలో భక్తులు అదే విధంగా పాండురంగాపురం సమ్మక్క సారక్క దంతేశ్వరమ్మ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ వండుగను జరుపుకుంటున్నారని తెలిపారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - చింతపల్లి: ప్లాస్టిక్‌ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదామని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అన్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవింద్ర నాయక్ ఆధ్వర్యంలో బుధవారం చింతపల్లి వారపు సంతలో విద్యార్థులు, అధ్యాపకులు ప్లాస్టిక్ ను నిషేధించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భావితరాలకు భవిష్యత్తును అందిద్దామన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వెదురుబుట్టలు, కాగితపు సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ అధ్యాపకురాలు లీలా పావని, జగదీష్, నాగేశ్వరరావు, పీడీ శివరాంకుమార్, ఎన్ఎస్ఎస్ సభ్యులు ఈశ్వర్, రవి, పూర్ణ, సతీష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై రైతులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - చింతపల్లి: స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడు రోజులు పాటు "శాస్త్రీయ తేనెటీగల పెంపకం" పై రైతులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్ ఏ ఆర్ ఎస్.. ఏ డీ ఆర్. డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. జాతీయ తేనెటీగల బోర్డు సౌజన్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన 25 రైతులకు ఈనెల 17 నుండి 24 తేదీ వరకు ఏడు రోజులు పాటు "శాస్త్రీయ తేనెటీగ ల పెంపకం" పై రైతులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సాహవంతులైన రైతులు మరియు మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన

కోరారు. ఆసక్తిగల రైతులు తమ ఆధార్ కార్డుతో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలకు ఈ కార్యక్రమ సమన్వయకర్త ,సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎన్ సందీప్ నాయక్ (98 8 51 12 5 6 4) ను సంప్రదించాలని ఆయన కోరారు.

వైసీపీ పథకాలను తుంగలో తొక్కిన కూటమి

విశాలాంధ్ర - చింతపల్లి: వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు అందించిన పథకాలను తుంగలో తొక్కిన ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెల్లి సుధాకర్ అన్నారు. ఆ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని చింతపల్లిలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఆయన ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కార్ ప్రజలకు ఇచ్చిన

హామీలను విస్మరించిందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ హలియా రాణి, మాజీ ఎంపీపీ బాబురావు, ఆ పార్టీ మండల అధ్యక్షులు మోర్ రవి ఎస్సీ సెల్ అధ్యక్షులు చిందాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చలో పిఠాపురంను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఈ నెల 14వ తేదీన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో పెద్ద ఎత్తున జరుగుతుందని సభ జయప్రదానికి కార్యకర్త నుండి నాయకులు వరకు జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జనసేన పార్టీ పట్టణ నాయకులు పిన్నింటి.జయకృష్ణ కోరారు. బుధవారం పట్టణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను విడుదల చేశారు.ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో , తులసీదాస్, రెడ్డి కరుణ, దుర్గాసిరవి,బొంగు సురేష్, జన సైనికులు పాల్గొన్నారు.

కుమారుడి మరణంపై విచారణ జరపండి: డీఎస్పీకి తల్లి ఫిర్యాదు

విశాలాంధ్ర - వై.రామవరం: బైక్ యాక్సిడెంట్‌లో తన నాలుగేళ్ల కుమారుడు కర్రా జస్విక్ రెడ్డి మృతిపై విచారణ జరిపి దీనికి కారణమైన చవితిదిబ్బలకు చెందిన ఒలిరెడ్డి మాధవ్‌పై చర్యలు తీసుకోవాలని బాలుడి తల్లి నగదేవి రంపచోడవరం డీఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఈ నెల 8న సాయంత్రం 6.30 సమయంలో తన భర్త స్వామిరెడ్డి తన కుమారుడితో బైక్‌పై కె.ఏర్రగొండ నుండి పెదవులెంపాడు వస్తుండగా చినవులెంపాడు జంక్షన్ వద్ద తల్లి పిల్ల అంబులెన్స్ వెనక వైపుగా వస్తుండగా చవితీదిబ్బలు నుండి బైక్‌పై వస్తున్న మాధవ్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మాధవ్ తన బైక్‌ను రేగడిపాలెంలో దాచి పెట్టాడని ఆ బైక్‌ను గ్రామస్తులు పట్టుకోవడం జరిగిందన్నారు. ఉలెంపాడు గ్రామానికి చెందిన రాయవరపు లక్ష్మణ్‌రావు మరుచటి రోజు స్థానిక ఎస్సైకు తెలపడం జరిగిందని, ఎస్ఐ వస్తారని ఎదురుచూసి కుమారుడి అంత్యక్రియలు పూర్తి చేశామన్నారు. అనంతరం స్టేషన్ వెళ్ళగా యక్సిడెంట్ చేసిన మాధవ్ కుమారుడి మరణంతో మతిస్థిమితం లేని తన భర్త స్వామిరెడ్డీని భయభ్రాంతులకు గురిచేసి తెల్ల కాగితంపై సంతక చేయించుకున్నారని, విచారణ చేసి తమకు న్యాయం చేయాలని ఆ ఫిర్యాదులో తల్లి, గ్రామస్తులు కోరారు.

గృహనిర్మాణం కోసం అదనపు సహాయం

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు మండలంలో పియంఏవై గ్రామీణ స్కీం కింద 448 ఇల్లు మంజూరైనవి మరియు పిఎం జన్మన్ పథకం కింద 185 గృహాలు మంజూరైనవి. పూర్తి కాకుండా వివిధ దశలలో ఉన్నటువంటి గృహాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనపు సహాయం కింద ఎస్టీలకు 75వేలు పి.వి.టి.జులకు లక్ష రూపాయలు అదునపు సహాయం



కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి ఓ మంజూరు చేయడమైనది. దీనిపైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి హౌసింగ్ చీఫ్ సెక్రటరీ జై జైన్ గృహ నిర్మాణ శాఖ చైర్మన్ తాత బాయ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు, కలెక్టర్ రంపచోడవరం నియోజకవర్గం మిరియాల శిరీష దేవి గృహ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు మండల అధ్యక్షులు ఇల్లా చిన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి నూకాలమ్మ జాతర

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగిలో ఈ నెల 27,28,29 తేదీలలో జరిగే నూకలమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుదామని మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన నూకలమ్మ గుడిలో గ్రామ పెద్దలు, యువత, అఖిలపక్ష నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో అమ్మవారి జాతరను కనీవినీ ఎరుగని రీతిలో జరుపు దామని, దీనికి అన్ని వర్గాల ప్రజలు, నాయకులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, జనసేన అధ్యక్షుడు బోదిరెడ్డి త్రిమూర్తులు, టిడిపి నాయకులు చీడిపల్లి అప్పారావు, ముప్పన మోహన్, వైసీపీ నాయకులు, దాట్ల వెంకటేశ్వరాజు, కుశరాజు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో నూతన సంస్కరణలపై సూచనలు

విశాలాంధ్ర - పార్వతీపురం: ఎన్నికల ప్రక్రియ మరింత బలోపేతం చేయడానికి, ఎన్నికల ప్రక్రియలో నూతన సంస్కరణలు తీసుకు వచ్చే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం, గుర్తింపు పొందిన అన్నీ జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి అవసరమైన సలహాలు సూచనలు ఆహ్వానిస్తుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, 1951 ఓటర్ల నమోదు నియమాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి వంటి అంశాలపై సలహాలు, సూచనలను ఈనెల 31లోగా అందజేయాలని ఆయన సూచించారు. వచ్చిన సూచనలు, సలహాలపై భారత ఎన్నికల సంఘం ఏప్రిల్ 30న అన్నీ జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చిస్తారని ఆయన తెలిపారు.

కంటి చూపును మెల్లగా హరించు వ్యాధి గ్లకోమా

విశాలాంధ్ర - పార్వతీపురం: శరీరంలో ఏ అవయవానికి భాధ కలిగించిన ఆ బాధను కళ్లే వ్యక్త పరుస్తూ వుంటుంది. "సర్వేంద్రీయానాం నయనం ప్రధానం" అనే సూక్తి అందరికీ తెలిసిందే. ప్రపంచంలో ప్రకృతి అందాలను కళ్లున్న ప్రతీ ఒక్కరూ చూసి ఆరాధించి మధురానుభూతి పొందుతుంటారు. ఆ కళ్లే కనిపించకపోతే జీవితం అంధకార మవుతుంది. ప్రఖ్యాత రచయిత హెలెన్ కెల్లర్ మాటల్లో చెప్పాలంటే "నాకు దేవుడు మూడు రోజులు కంటి చూపును ప్రసాదిస్తే చాలు మీరు ఎవరు జీవితంలో చూడలేనివి నేను మూడు రోజులలో చూస్తానని అన్నారు. "ఐస్ ఆర్ విండోస్ ఆఫ్ ద సోల్" కళ్ళు తెరిస్తే ప్రపంచం మన ముందుంటుంది, ఆ కళ్ళే మూసుకుంటే అంతా అంధకారమే. కాబట్టి కంటి చూపుకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్యాధికారి జీరు నగేష్ రెడ్డి కోరారు.

గ్లకోమా అంటే ఏమిటి :

గ్లకోమా(నీటికాసులు) అనేది కళ్లకి సంబంధించిన వ్యాధి. కంటి యొక్క డ్రైనేజ్ నిర్మాణాలు సరిగ్గా పనిచేయక పోవడం వలన కంటి లోపల పీడనం పెరిగి ఆప్టిక్ నరానికి హానీ కలిగిస్తుంది. గ్లకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించక పోయినా క్రమేణా చూపు కోల్పోవచ్చు. ఈ వ్యాధి బారిన పడిన చాలామందికి వ్యాధి వచ్చినట్లు తెలియదు. దీనిని తెలుసుకొననిచో లేదా చికిత్స చేయించుకొననిచో శాశ్వతంగా చూపు కోల్పోవచ్చు. ప్రధమంగా ఈ వ్యాధిని కంటి ఒత్తిడిని పరీక్షించి గుర్తించవచ్చు. ఈ ప్రక్రియనే "ఇంట్రా ఆక్యులర్ ప్రెషర్" అంటారు. ఆరోగ్యకరమైన కన్ను అక్వియస్ అనే ద్రవ పదార్థాలు ఉత్పత్తి చేస్తుంది మరియు అదే స్థాయిలో డ్రైన్ చేస్తుంది. ఈ డ్రైనేజ్ ప్రక్రియను అడ్డుకోబడినప్పుడు అధిక ఒత్తిడి వచ్చి ద్రవం సాధారణ స్థాయిలో బయటకు వెళ్లదు. దీని ద్వారా పెరిగిన ఒత్తిడి ఆప్టిక్ నరానికి ఎదురుగా తోస్తుంది. తద్వారా కన్నుకి నష్టం కలిగే అవకాశం ఉంది. దీని వల్ల క్రమక్రమంగా కంటి చూపు కోల్పోవచ్చు.

గ్లకోమా ఎవరికి వస్తుంది :

కుటుంబంలో గ్లకోమా చరిత్ర వున్నవారికి (వంశ పారంపర్యంగా) మధుమేహ వ్యాధి వున్నవారికి, బిపి వున్నవారికి (రక్తపోటు), దీర్ఘకాలిక స్టెరాయిడ్స్ వాడకం వున్నవారికి, ప్రమాదాలలో కంటికి గాయాలు అయినప్పుడు.

గ్లకోమాను ఎలా కనుగొనవచ్చు :

గ్లకోమాను కనుగొనడానికి కంటి వైద్యుడిచే పూర్తి పరీక్షలు చేయించుకోవడం ఉత్తమ మార్గం. సంపూర్ణ కంటి పరీక్షలో కంటి ఒత్తిడి (ఐఓపి) కొలత, కంటి డ్రైనేజ్ ప్రక్రియ మరియు ఆప్టిక్ నరాన్ని పరీక్షించడం, కంటి విజువల్ ఫీల్డ్ పరీక్షలు ద్వారా కంటి చూపుని పరిశీలించి గ్లకోమాను గుర్తిస్తారు. ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి. కంటి వెలుగు లేకపోవడం అనేది ఒక శాపం. ఈ రోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా గ్లకోమ వ్యాధిపై అవగాహన సదస్సు, నివారణ చర్యలు, నేత్ర పరీక్షలునేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి.

ముఖ్యంగా రక్తపోటు వున్నవారు గ్లకోమ పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది మార్చి 2వ వారం వారోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం అందత్వ కేసుల్లో 5 శాతం గ్లకోమ అంధత్వం ఆక్రమించి ఉన్నదని తెలుపుతుంది. మన దేశంలో 68 లక్షల మంది ఒకటి లేదా రెండు కళ్ళలో అంధత్వంతో బాధపడుతున్నట్టు, వీరిలో 10 లక్షల మంది రెండు కళ్ళు కూడా అంధత్వంవలన పూర్తిగా దృష్టి కోల్పోయారని అన్నారు.

నేత్ర వైద్య నిపుణులు డా. వెంకటేష్ మట్లాడుతూ వ్యాధి లక్షణాలు వున్నప్పుడు సకాలంలో సరైన చికిత్స పొందకపోవడం వలన, నిర్లక్ష్యం చేయడంవల్ల శాశ్వతంగా అంధత్వం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో ఆప్తలమిక్ అధికారులు మరియు నేత్ర సహాయకులు ద్వారా నేత్రదానంపై అవగాహన సదస్సులు, ర్యాలీల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా నేత్ర వైద్యాధికారి నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. శ్యామల, డా. విజయమోహన్, జిల్లా ఎన్జీఓ అధ్యక్షులు కిషోర్, నేత్ర వైద్యాధికారి శ్రీనివాసరావు, హెడ్ నర్స్ భారతి, ప్రజలు పాల్గొన్నారు.

100 కేజీల గంజాయి పట్టివేత: ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండలంలోని ఆంధ్ర, ఒడిశా సరిహద్దులో గంజాయి పట్టుబడింది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికి ప్రాణాలను తెగించి ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ (పాడేరు) సిబ్బంది గంజాయిని పట్టుకున్నారు. దీనికి సంబంధించి పాడేరు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ రాజారావు తెలిపిన వివరాలు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు జాకరవలసలో ముందస్తు సమాచారం మేరకు సిబ్బంది మాటు వేశామన్నారు. ఒడిశా నుంచి గంజాయితో వస్తున్న ఆటోను ఆపేందుకు ప్రయత్నించామన్నారు. గంజాయితో వస్తున్న వ్యక్తి గమనించి జాకరవలస మీదుగా ఆటోను వేగంగా నడిపే ప్రయత్నంలో నంతెనలో ఆటోను అదుపు తప్పించి పారిపోయారు. సిబ్బందితో అతికష్టం మీద నిందితుడిని అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు. 100 కేజీల గంజాయిని ఆటోలో తరలిస్తున్నట్లు నిర్ధారించడం జరిగిందని చెప్పారు. కితలంగి పంచాయతీ కిండంగిగుడ గ్రామానికి చెందిన సోఛ.లోకేశ్వరరావు గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారని, నిందితుడిపై కేసును నమోదు చేసి, పట్టుబడ్డ గంజాయిని అరకులోయ ఎక్సైజ్ శాఖ స్టేషన్లో తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది శంకర్బబు, ఎం. ఎం నాయుడు, రాజుకుమార్, విఆర్వో అనిల్కుమార్ పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలకి వెళ్లి అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలి

ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

విశాలాంధ్ర,పార్వతీపురం : పార్వతీపురం ఐటీడిఎ పరిధిలోని ప్రతి గిరిజన గ్రామానికి వెళ్లి అటవీ ఉత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ జీసీసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కార్యాలయంలో జిసిసి ద్వారా అందుతున్న కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తుల కొనుగోళ్లను ప్రతి గిరిజన గ్రామానికి వెళ్లి చేయాలని అన్నారు. అదేవిధంగా అటవీ ఉత్పత్తులను ఎప్పటికప్పుడు కోల్డ్ స్టోరేజ్ మరియు గొడౌన్సు కు తరలించాలని చెప్పారు. ఇందులో ఎటువంటి అవకతవకలు పాల్పడితే, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చాలామంది దళారీలు తూకం మరియు ధరలతో గిరిజనులను మోసం చేస్తూ గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. కొనుగోలపై బిల్లులని గిరిజనులకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గిరిజనులు పండించిన అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని పీఓ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గుమ్మలక్ష్మీపురం, సాలూరు మరియు పార్వతిపురం బ్రాంచ్ పరిధిలో గల జిసిసి రిక్రూట్మెంట్ స్టాఫ్ తో సమావేశాన్ని నిర్వహించారు.

అదేవిధంగా ఈ నెలాఖరుకు జిసిసి వారికి ఇచ్చిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని, అందుకోసం సిబ్బంది తప్పనిసరిగా గ్రామాలకు వెళ్లి వారి వారి వద్ద ఉన్న అటవీ ఉత్పత్తుల్లో కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇతర నిత్యవసర వస్తువులు అమ్మకాలు, తయారు చేయబడిన రిటైల్ మార్కెటింగ్ వస్తువులన్నీ కూడా లక్ష్యం మేరకు విక్రయాలు జరపాలని కోరారు. జిసిసి నిర్వహిస్తున్న మండల ఎం ఎల్ ఎస్ పాయింట్ నుంచి నిత్యవసర వస్తువులు సక్రమంగా గిరిజనలకు చేరాలని ఆదేశించారు. పెట్రోల్ బంకు మరియు గ్యాస్ కూడా అమ్మకాలు పెంచాలని ఆదేశించారు. ఈసమావేశంలో జిసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్, గుమ్మలక్ష్మీపురం బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, సాలూరు బ్రాంచ్ మేనేజర్ రామారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలో కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర - చింతపల్లి: స్థానిక ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పాడేరు శాసనసభ్యుడు , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. మంగళవారం స్థానిక ఆసుపత్రిలో, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంక అధ్యక్షతన జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి ఉన్నప్పుడు వారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. కౌన్సిలింగ్ నిమిత్తము ప్రత్యేక కేంద్రం సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంకకు ఆయన సూచించారు. ఇలా ఉండగా రోగులకు మెరుగైన వైద్యం అందాల్సిన పరిస్థితుల్లో జిల్లా ఆసుపత్రులకు వెళ్లేందుకు నిరాకరిస్తూ ఇక్కడే ఉండిపోయిన సంఘటనల నేపథ్యంలో ఆయన పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్ దురియా పుష్పలత, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెల్లీ సుధాకర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాగిన దేవుడమ్మ , జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు , ఆసుపత్రి వైద్యులు ప్రభావతి భారతి, లావణ్య, రుక్మిణి, చంద్రశేఖర్, రమేష్, సాయికృష్ణ, వైద్య సిబ్బంది తో పాటు ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి కార్మికుల సమస్యలు: - విధి నిర్వహణలో తాము ఎన్నో సమస్యలకు గురవుతున్న నేపథ్యం లో తమ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని, పారిశుద్ధ్య కార్మికులు పాడేరు శాసనసభ్యులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు కు వినతిపత్రం అందించారు. న్యాయమైనవి గా తమ సమస్యల ఉన్నందున వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కార్మికులు కోరారు. స్పందించిన ఆయన కార్మికుల న్యాయమైన కోరికల సాధనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు..

బోయ వాల్మీకులను ఆదివాసీ జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర - అరకులోయ: బోయ వాల్మీకులను ఆదివాసీ జాబితాలో చేర్చవద్దని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఆదివాసీ జాబితాలో చేర్చితే ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతుందని వారు వాపోయారు. పార్లమెంట్ సమావేశాలలో తెలంగాణ బిజెపి ఎంపీ డీకే అరుణ బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చాలని వ్యాఖ్యానించడాన్ని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. బోయ వాల్మీకులను ఆదివాసిజాబితాలో చేర్చాలని ఆలోచన మానుకోవాలని, ఆదివాసి జాబితాలో బోయ వాల్మీకులను చేర్చాలని ప్రయత్నిస్తే ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వం బోయ వాల్మీకులను ఆదివాసీ జాబితాలో చేర్చాలని నిర్ణయించి కమిషన్ వేసిందని, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి కూడా పంపించిందని వారు తెలియజేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా తీర్మానాన్ని ఆమోదించిందని వారు గుర్తు చేశారు. బోయ వాల్మీకులను ఆదివాసీ జాబితాలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వారు స్పష్టం చేశారు. అప్పట్లో ఈ విషయంపై ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ కమిషన్ కూడా ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు గృహాలు మంజూరు చేయాలని ప్రకటించడం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు గృహాల మంజూరు చేయడం వన్ బై సెవెంటీ చట్టానికి తూట్లు పొడవడమేనని వారు అన్నారు. భూ బదలాయింపు చట్టం అమల్లో ఉన్న మన్య ప్రాంతాల్లో ప్రభుత్వం ఏ విధంగా గృహాలు మంజూరు చేస్తుందని వారు ప్రశ్నించారు. భూ భాదలయింపు చట్టం రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కే జగన్నాథం, కే బుజ్జిబాబు పాల్గొన్నారు.

నేడు కవయిత్రి మొల్లమాంబ జయంతి

విశాలాంధ్ర,పార్వతీపురం : కవయిత్రి శ్రీమొల్లమాంబ జయంతి రాష్ట్ర పండుగగా గురువారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా బిసి సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఎస్ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ఆయన చెప్పారు. కవయిత్రి శ్రీమొల్లమాంబ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

స్వచ్ఛసుందర పార్వతీపురం కార్యక్రమానికి అనూహ్య స్పందన

జెండాఊపి ప్రారంభించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాను స్వచ్ఛ సుందరపార్వతీపురంగా తీర్చిదిద్దథంలో ప్రతిఒక్కరూ స్వచ్ఛంధముగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛంధ్రా - స్వర్ణంధ్రకార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సుందరపార్వతీపురంపై జిల్లాల్లోని అందరి అధికారులు, స్వచ్ఛంధ్ర ప్రతినిధులు, మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఎన్ సి సి క్యాడేట్లు, విద్యార్థిని విద్యార్థులు అందరితో కలిసి ఏర్పాటుచేసిన భారీ ర్యాలీను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జెండాఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కార్యాలయాల సముదాయం వరకు నినాదాలతో, స్లొగన్స్ తో బారీ ర్యాలీని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయంవద్ద, లయన్స్ క్లబ్ వద్ద సమావేశాన్ని నిర్వహించి కార్యక్రమఆవశ్యకతను మాట్లాడారు. అంతా కలిసికట్టుగా పనిచేసి స్వచ్ఛ సుందర పార్వతీపురం గా మన్యం జిల్లా కేంద్రాన్ని, మన్యం జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పారిశుధ్యాన్ని తొలగించి స్వచ్ఛ సమాజాన్ని ఏర్పాటు చేద్దామని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పార్వతీపురం సబ్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ స్వచ్ఛ సమాజం సమాచారం ప్రతి ఒక్కరికీ చేరాలన్నారు. పార్వతీపురం, సాలూరు లలో మురుగునీటి శుద్ధి ప్లాంట్లు మంజూరయ్యాయని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛఆంధ్రా రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని సంకల్పించిందన్నారు. పారిశుధ్యంపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కొండలరావు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా పరిషత్ ల డిప్యూటీ సిఇఓలు ఆర్ వి రామన్, సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి తిరుపతి నాయుడు, జిల్లా సహకార అధికారి శ్రీరామమూర్తి, జిల్లా మత్స్య శాఖఅధికారి వి. తిరుపతయ్య, ఐసీడీఎస్ పీడీ డా. టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎన్ కృష్ణ వేణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ కన్సల్టెంట్ శ్రీనివాసన్, స్వచ్ఛ సుందర పార్వతీపురం ప్రతినిధి జట్టు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు పద్మజ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,పట్టణ ప్రముఖ వైద్యులు ద్వారపురెడ్డి రామమోహన్ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బడే నాగభూషణరావు పాల్గొన్నారు.